
సాక్షి
ఆదిలాబాద్
శుక్రవారం । 25 । ఆగస్టు । 2023



తనువు చాలిస్తున్నారు..
మానసిక ఒత్తిడితో బలవన్మరణాలకు పాల్పడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ముందే గుర్తించి కౌన్సెలింగ్ ఇప్పిస్తే ఫలితముంటుందని వైద్యులు సూచిస్తున్నారు. 8లో▸



ప్యాసింజర్ రైళ్లకే పరిమితం
తలమడుగు రైల్వేస్టేషన్ ప్యాసింజర్ ట్రైన్లకే పరిమితమైంది. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. 9లో▸

గరిష్టం/కనిష్టం
32.0/24.0

వాతావరణం
సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఆకాశం మేఘావృతమవుతుంది. జిల్లాలో పలుచోట్ల జల్లులు కురిసే అవకాశముంది.

న్యూస్‌రీల్

పీహెచ్‌సీని పరిశీలించిన ఢిల్లీ బృందం



ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న బృందం సభ్యులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని గురువారం ఢిల్లీ బృందం పరిశీలించింది. కుష్ఠు నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు, నేషనల్ హెల్త్ ప్రోగాంపై స్థానిక వైద్యులు, సిబ్బంది తీసుకుంటున్న ప్రత్యేక చొరవను రీజినల్ డైరెక్టర్ మినిస్టర్ ఆఫ్ హెల్త్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ అనురాధ మేదోజ అభినందించారు. గ్రామీణులకు వైద్యం అందించడంలో పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది కృషిని ప్రశంసించారు. పీహెచ్‌సీలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంజేశారు. ఎల్‌సీడీసీ స్టేట్ డైరెక్టర్ జాన్‌బాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, లెప్రసీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీకాంత్, వైద్యాధికారులు సాగర్, కిరణ్, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: ప్రభుత్వ గుర్తింపు పొంది మూడేళ్లుగా స్వచ్ఛందంగా సంక్షేమ సేవలందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ (ఎన్జీవో)ల నుంచి సాంఘిక సంక్షేమశాఖ నిధి మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దళితాభివృద్ధి శాఖ అధికారి సునీతాకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధారాలతో సెప్టెంబర్ 9లోగా జిల్లా దళితాభివృద్ధిశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నిర్వహిస్తూ ఎలాంటి ఆర్థికసాయం పొందని స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని వివరించారు.

పనుల్లో వేగం పెంచాలి



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఇంద్రవెల్లి: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023 అవార్డులో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించడానికి ఈ నెల 26న కేంద్రం బృందం రానుందని, పనులు వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా సూచించారు. గురువారం మండలంలోని ముత్నూర్ గ్రామాన్ని సందర్శించారు. ఇంటింటా నిర్మించిన ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు, గ్రామంలోని పల్లె ప్రకృతివనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, పబ్లిక్ మరుగుదొడ్లు పరిశీలించారు. స్వచ్ఛతపై దృష్టి సారించాలని సూచించారు. డీఆర్డీవో కిషన్, డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, ఏపీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలి



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాంసి: అధికారమే లక్ష్యంగా పని చేయాలని మహారాష్ట్రలోని ఆర్మోరి ఎమ్మెల్యే కృష్ణ ఘజ్బే పిలుపునిచ్చారు. గురువారం అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా భీంపూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానాజీ, అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తే, నాయకులు సాకటి దశరథ్, రాకేశ్, దేవారెడ్డి, ప్రకాశ్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన బోథ్ ఎమ్మెల్యే బాపురావు

తాంసి: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మానవత్వం చాటుకున్నారు. ఎమ్మెల్యే బాపురావు గురువారం జిల్లా కేంద్రం నుంచి భీంపూర్ మండల కేంద్రానికి వెళ్తుండగా బట్టిసావర్గాం సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద అదుపుతప్పి కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న, కారులో ప్రయాణిస్తున్నవారికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ఎమ్మెల్యే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులను తన వ్యక్తిగత సిబ్బందితో వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.



మావల బంజారాహిల్స్ వెంచర్‌లో అనధికారికంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు

అనుమతి లేకుండానే..



ఇది ఆదిలాబాద్ పట్టణంలోని మావల లోగల 181 సర్వే నంబర్‌లో ఉన్న బంజారాహిల్స్ నూతన రియల్ వెంచర్. ఇందులో అనేక ప్లాట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం కోసం దారి పొడవునా స్తంభాలు వేశారు. తీగలు వేసి ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాల్సి ఉంది. కొత్త వెంచర్లలో విద్యుత్ పనులు చేపట్టాలంటే ఆ శాఖకు డబ్బులు చెల్లించి అనుమతి తీసుకోవాలి. కానీ.. ఎలాంటి అనుమతి లేకుండానే ఇక్కడ స్తంభాలు వేశారు. మిగతా పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోనే విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు కొలువుంటారు. వారికి ఈ అనధికార పనులు కనిపించలేదా? అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

- 'రియల్' వెంచర్‌లో కరెంట్ పనులు
- డబ్బులు చెల్లించలే.. సాంక్షన్ రాలే..
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు
- విద్యుత్‌శాఖ ఆదాయానికి గండి

సాక్షి, ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని మావలలో ఏర్పాటు చేసిన రియల్ వెంచర్‌లో విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొదట వెంచర్ యజమానులు ఓ కాంట్రాక్టర్ ద్వారా పనులు చేపట్టేలా ఒప్పందం చేసుకున్నారు. ఆ తర్వాత మరో కాంట్రాక్టర్ తక్కువ వ్యయంలోనే పనులు పూర్తి చేస్తానని చెప్పగా అతడితో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ఇరువురు కాంట్రాక్టర్ల మధ్య వివాదం ముదిరింది. మొదటి కాంట్రాక్టర్ ఈ విషయంలో తాడోపేడో తేల్చుకునేందుకు బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కార్యాలయానికి వెళ్లాడు. ఈ వెంచర్‌లో అసలు అనుమతి లేకుండానే అనధికారికంగా విద్యుత్ పనులు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశాడు. అతడు ఫిర్యాదు చేస్తున్నాడనే విషయం తెలిసిన రెండో కాంట్రాక్టర్ అక్కడికి చేరుకున్నాడు. ఇరువురు కార్యాలయంలోనే గొడవకు దిగారు. ఇద్దరూ కొట్టుకునేంత పనిచేశారు. దీంతో రియల్ వెంచర్‌లో అనధికారికంగా కొనసాగుతున్న విద్యుత్ సరఫరా పనుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ఇదీ.. అసలు కథ

మావల బంజారాహిల్స్ వెంచర్ యజమాని విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి శాఖాపరంగా అంచనా వ్యయం రూపొందించి మంజూరు చేయాలి. ఒకవేళ రూ.10 లక్షల వరకు అంచనా విలువ ఉంటే ఎస్‌ఈ పరిధిలోనే సాంక్షన్ ఇస్తారు. ఆపై ఉంటే వరంగల్ సీఎండీ ద్వారా అనుమతులు పొందాలి. ఈ పనులకు సంబంధించి రూ.30 లక్షలు అంచనా వ్యయం అవుతుందని రూపొందించారు. శాఖాపరంగా మంజూరు ఇస్తే వినియోగదారు అందుకు సంబంధించి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సంస్థ పరంగా ఈ పనులు చేపట్టేందుకు అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. దాంట్లో ఏ కాంట్రాక్టర్ తక్కువ వ్యయంతో పనులు చేపట్టేందుకు ముందుకు వస్తాడో.. అతడికే పనులు ఇవ్వాలి. ఆ తర్వాత వర్క్ ఆర్డర్ జారీ అవుతుంది. తదుపరి పనులు ప్రారంభించాలి. అయితే ఈ వెంచర్‌కు సంబంధించి విద్యుత్‌శాఖ నుంచి వర్క్ చేపట్టే విషయంలో సాంక్షన్ రాలేదు. యజమాని ఎలాంటి డబ్బులు చెల్లించలేదు. వర్క్ ఆర్డర్ రానే లేదు. ఇక్కడ మాత్రం ఇప్పటికే స్తంభాలు వేసేశారు. విద్యుత్ తీగలు లాగే పనులు మొదలుపెట్టారు. ఇలా.. అనధికారికంగానే పనులు జరిగిపోతున్నాయి. ఒకవేళ అధికారికంగా జరిగి ఉంటే పర్యవేక్షణ చార్జీల కింద సంస్థకు అంచనా విలువలో టర్న్‌కీ పద్ధతిలోనైతే 10 శాతం వరకు చెల్లించాలి. వెంచర్ యజమానులు కొంతమంది విద్యుత్ శాఖాధికారులతో కుమ్మక్కై సంస్థ ఆదాయానికి గండి కొడుతున్నారు. కళ్ల ముందే పనులు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.

దొరికితేనే దొంగ..!

దొరికితేనే దొంగ.. లేదంటే దొర.. అన్నట్లుగా ఈ వ్యవహారంలో విద్యుత్‌శాఖ అధికారుల లోపాయికారితనం బయటపడుతోంది. జిల్లా కేంద్రంలో ఇలా అనధికారికంగా పనులు చేపట్టడం కొంతమంది క్షేత్రస్థాయి అధికారులకు వెన్నతో పెట్టిన విద్య. ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు చక్కబెట్టి సంస్థ ఆదాయానికి భారీగా గండి కొట్టి తమ జేబులు నింపుకోవడంలో కొంతమంది అధికారులు సిద్ధహస్తులు. వారికి ఉన్నతాధికారుల అండదండలు ఉండడంతోనే ఇదంతా సాధ్యమని శాఖలో చర్చ సాగుతోంది. ఇద్దరు కాంట్రాక్టర్లకు వర్క్ విషయంలో మొదలైన వివాదం ఫిర్యాదు చేసేదాకా వెళ్లడం, అక్కడ రాళ్లతో కొట్టుకునే పరిస్థితి ఏర్పడడంతో ఈ దొంగతనం బయటకొచ్చింది. విద్యుత్ శాఖలో చడీచప్పుడు లేకుండా ఇలా అనధికారికంగా జరిగే పనుల వ్యవహారంతో సంస్థకు రూ.కోట్లలో గండి పెడుతోంది.

విచారణ చేపడుతున్నాం

కాంట్రాక్టర్ అశోక్ ఫిర్యాదుపై బంజారాహిల్స్ వెంచర్‌లో అనధికారికంగా చేపట్టిన పనులపై విచారణ చేపట్టేందుకు ఏడీ స్థాయి అధికారిని నియమించాం. 'రియల్' వెంచర్ యజమానులు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేసుకోవడంతో దాని అంచనా వ్యయం రూపొందించాం. సాంక్షన్ మాత్రం ఇవ్వలేదు. ఇలా అనుమతి ఇవ్వకముందే పనులు చేపడుతున్నారని కాంట్రాక్టర్ ఫిర్యాదు చేశాడు. పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నాం.
– హరికృష్ణ, డీఈ (ఆపరేషన్), విద్యుత్‌శాఖ

'గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సందీప్ దుర్వే

ఆదిలాబాద్‌రూరల్: రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మహారాష్ట్ర ఎమ్మెల్యే సందీప్ దుర్వే, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ రూరల్, మావల మండలాల పార్టీ కార్యకర్తలతో ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా చాందా (టీ) గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించి పార్టీ పటిష్టానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు శ్రీనివాస్, సంతోష్, సత్యం, నాందేవ్, ఫరీద్, సుహాసినీరెడ్డి, జ్యోతిరెడ్డి, ధోని జ్యోతి, సునందరెడ్డి, మయూర్ చంద్ర, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆమరణ దీక్ష చేస్తాం'



దీక్ష శిబిరంలో నినదిస్తున్న నాయకులు

బోథ్: ప్రభుత్వం ఎన్నికల్లోపు బోథ్‌ను డివిజన్ చేయకుంటే ఆమరణ దీక్ష చేస్తామని బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. గురువారం దీక్ష 40వ రోజుకు చేరగా శిబిరంలో టీజీవీపీ నాయకులు, సాధన సమితి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు ప్రకటించారు. దీక్షాపరులకు పలువురు నాయకులు సంఘీభావం ప్రకటించారు. తాము శాంతియుతంగా దీక్షలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో చేపట్టబోయే ఉద్యమానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

'కేంద్రం నిధులు మళ్లిస్తున్న రాష్ట్ర సర్కార్'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తుషార్ రాథోడ్

ఇంద్రవెల్లి: కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని మహారాష్ట్రలోని ముఖేడ్ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్ ఆరోపించారు. గురువారం మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అసెంబ్లీ ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌కు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడానికి ఆమె చేసిన అవినీతే కారణమని ఆరోపించారు. జాన్సన్‌నాయక్ నాన్ లోకల్ నాయకుడని, వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంజేశారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, జెడ్పీటీసీ సభ్యులు ఆర్క పుష్పలత, రఘురాం, జానుబాయి, నాయకులు శివకుమార్ జైస్వాల్, దీప్‌సింగ్‌షెకావత్, ఆరెల్లి రాజలింగు, అమోల్, మధు, విజయ్, మరప రాజు, చంపత్, మస్కే రాజువర్ధన్, దిలీప్‌మోరె తదితరులున్నారు.

చంద్రయాన్–3 సక్సెస్‌పై సంబురాలు



జాతీయ గీతం ఆలపిస్తున్న నాయకులు, విద్యార్థులు

ఆదిలాబాద్: చంద్రయాన్–3 విజయవంతం కావడంతో జిల్లా కేంద్రంలో గురువారం సంబురాలు జరుపుకొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం నుంచి పట్టణ వీధుల గుండా నేతాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అర్ని ఎమ్మెల్యే సందీప్ దుర్వే మాట్లాడారు. చంద్రయాన్–3 విజయం ప్రపంచ చరిత్రలో భారతదేశాన్ని గొప్ప స్థానంలో నిలిపిందని చెప్పారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మాట్లాడుతూ.. చంద్రయాన్–3 ఇస్రో సాధించిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రధాని మోదీ హయాంలో చంద్రయాన్ విజయవంతం కావడం హర్షణీయమని పేర్కొన్నారు. నాయకులు చిల్కూరి జ్యోతిరెడ్డి, చిట్యాల సుహాసినీరెడ్డి, లోక ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్‌టౌన్: చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఖైదీలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ సూచించారు. గురువారం పట్టణంలోని జిల్లా జైలులో ఖైదీలకు పొగాకు ద్వారా కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షణికావేశంలో తప్పులు జరుగుతాయని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పొగాకు పీల్చడం ద్వారా క్యాన్సర్ బారిన పడతారని తెలిపారు. మత్తు పదార్థాలతో ఆరోగ్యం క్షీణిస్తుందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. జైలు సూపరింటెండెంట్ అశోక్, పొగాకు నియంత్రణ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్, జైలు మెడికల్ ఆఫీసర్ విన్యాస, అధికారులు సూర్యప్రకాశ్, మధు, ప్రకాశ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు తీపి కబురు

- టీచర్ పోస్టుల భర్తీకి కసరత్తు
- రెండురోజుల్లో నోటిఫికేషన్..!
- ఆనందంలో నిరుద్యోగులు



ఆదిలాబాద్‌టౌన్: నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొన్నేళ్లుగా ఉపాధ్యాయ నియామకాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రెండురోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురువారం వెల్లడించారు. కాగా, జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల వివరాలను విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందించారు. గతంలో టీఎస్‌పీఎస్సీ ద్వారా టీఆర్టీ ప్రక్రియ చేపట్టగా, ఈసారి డీఎస్సీ ద్వారానే పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. దీంతో నిరుద్యోగులకు మేలు జరగనుండగా సర్కారు బడుల్లోనూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందనుంది. 2017లో టీఆర్టీ నిర్వహించగా, ఆ తర్వాత ఉపాధ్యాయ నియామక ప్రక్రియ చేపట్టలేదు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఏదేమైనా నిరుద్యోగులకు మాత్రం ప్రయోజనం చేకూరనుంది.

జిల్లాలో 281 పోస్టులు ఖాళీ

ఆదిలాబాద్ జిల్లాలో 281 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. వీటిలో 206 ఎస్జీటీ పోస్టులు, 59 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 14 భాషా పండితుల పోస్టులు, రెండు పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 555 దాకా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో మొత్తం 3,028 ఉపాధ్యాయ పోస్టులు ఉండగా, 2,482 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఎస్ఏ గణితం ఉర్దూ మీడియం (ప్రభుత్వ)లో–1, ఎస్ఏ గణితం మరాఠీ మీడియం (లోకల్‌బాడీ)లో–2, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ తెలుగు మీడియం (ప్రభుత్వ)లో–1, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ తెలుగు మీడియం (లోకల్‌బాడీ)లో–2, ఫిజికల్ సైన్స్ ఉర్దూ మీడియం (ప్రభుత్వ)లో–2, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ ఉర్దూ మీడియం (లోకల్‌బాడీ)లో–1, ఎస్ఏ బయోసైన్స్ తెలుగు మీడియం (లోకల్‌బాడీ)లో–8, ఎస్ఏ బయోసైన్స్ మరాఠీ మీడియం (లోకల్‌బాడీ)లో–1, ఎస్ఏ సాంఘికశాస్త్రం తెలుగు మీడియం (ప్రభుత్వ)లో–2, ఎస్ఏ సాంఘికశాస్త్రం తెలుగు మీడియం (ప్రభుత్వ)లో–17, ఎస్ఏ సాంఘికశాస్త్రం ఉర్దూ మీడియం (ప్రభుత్వ)లో–1, ఎస్ఏ సాంఘికశాస్త్రం ఉర్దూ మీడియం (లోకల్‌బాడీ)లో–1, ఎస్ఏ సాంఘికశాస్త్రం మరాఠీ మీడియం (లోకల్‌బాడీ)లో–2, ఎస్ఏ తెలుగు (లోకల్‌బాడీ)లో–4, ఎస్ఏ హిందీ (లోకల్‌బాడీ)లో–2, ఎస్ఏ ఇంగ్లిష్ (ప్రభుత్వ)లో–2, ఎస్ఏ ఇంగ్లిష్ (లోకల్‌బాడీ)లో–6, ఎస్ఏ ఉర్దూ (లోకల్‌బాడీ)లో–1, ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ తెలుగు (ప్రభుత్వ)లో–1, ఎస్ఏ ఫిజికల్‌ఎడ్యుకేషన్ తెలుగు (లోకల్‌బాడీ)లో–1, ఎల్‌పీ తెలుగు (ప్రభుత్వ)లో–6, ఎల్‌పీ తెలుగు (లోకల్‌బాడీ)లో–3, ఎల్‌పీ హిందీ (ప్రభుత్వ)లో–1, ఎల్‌పీ మరాఠీ (లోకల్‌బాడీ)లో–2, ఎల్‌పీ ఉర్దూ (లోకల్‌బాడీ)లో–2, ఎస్జీటీ తెలుగు మీడియం (ప్రభుత్వ)లో–17, ఎస్జీటీ తెలుగు మీడియం (లోకల్‌బాడీ)లో–126, ఎస్జీటీ ఉర్దూ మీడియం (ప్రభుత్వ)లో–10, ఎస్జీటీ ఉర్దూ మీడియం (లోకల్‌బాడీ)లో–31, ఎస్జీటీ ఇంగ్లిష్ మీడియం (లోకల్‌బాడీ)లో–2, ఎస్జీటీ హిందీ మీడియం (లోకల్‌బాడీ)లో–1, ఎస్జీటీ హిందీ మీడియం (లోకల్‌బాడీ)లో–1, ఎస్జీటీ మరాఠీ మీడియం (ప్రభుత్వ)లో–4, ఎస్జీటీ మరాఠీ మీడియం (లోకల్‌బాడీ)లో–10, పీఈటీ తెలుగు (ప్రభుత్వ)లో–1, పీఈటీ హిందీ (ప్రభుత్వ)లో–1 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

పోస్టులకు తీవ్ర పోటీ

ఉపాధ్యాయ పోస్టుల కోసం తీవ్ర పోటీ నెలకొననుంది. 2017లో టీఆర్టీ నిర్వహించగా, ఆ తర్వాత ప్రభుత్వం నియామక ప్రక్రియ చేపట్టలేదు. గతేడాది జూలైలో టెట్ నిర్వహించింది. ఈ సంవత్సరం కూడా వచ్చే నెల 15వ తేదీన టెట్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కొత్త జిల్లాల వారీగానే డీఎస్సీ ప్రక్రియ జరగనుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మంత్రి ప్రకటనతో అభ్యర్థుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.

వివరాలు ప్రభుత్వానికి అందించాం



జిల్లాలో 281 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, వివరాలు ఇదివరకే ప్రభుత్వానికి పంపించాం. డీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ జారీ అయితే పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ అవుతాయి. ఉపాధ్యాయుల కొరత తీరుతుంది. విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. – ప్రణీత, డీఈవో

ఉత్సాహంగా టార్గెట్‌బాల్ పోటీలు

జైనథ్: మండలంలోని పిప్పర్‌వాడ అభ్యుదయ పాఠశాలలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి టార్గెట్‌బాల్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. అండర్–17, 19 బాల, బాలికల విభాగంలో నిర్వహించిన ఈ పోటీలను ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావుతో కలిసి జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్షరక్రమంలో ముందున్న ఆదిలాబాద్ జిల్లాను ఆటల్లోనూ ముందుండేలా వ్యాయామ ఉపాధ్యాయులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి పోటీలకు సన్నద్ధులను చేయాలని సూచించారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీల కన్వీనర్, పాఠశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ రమణ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మరిన్ని పోటీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన జిల్లా టార్గెట్ బాల్ క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో పేటా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి, జిల్లా అథ్లెటిక్ సంఘం ప్రధాన కార్యదర్శి పీ రాజేశ్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి జ్యోతిష్వరన్, సీనియర్ పీడీ మహేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు వీజీఎస్ రాకేశ్, రాహుల్ అగర్కర్, వినోద్, ప్రియాంకారెడ్డి, మజీద్, ముస్తఫా పాల్గొన్నారు.

మద్యం షాపులకు రీ నోటిఫికేషన్ జారీ

- 28వరకు దరఖాస్తు ప్రక్రియ
- 29న కలెక్టరేట్‌లో లక్కీడ్రా

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో వాయిదాపడ్డ తొమ్మిది మద్యం దుకాణాలకు డీపీఈవో హిమశ్రీ రీనోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 24నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈనెల 21న మద్యం షాపులకు లక్కీడ్రా నిర్వహించిన విషయం తెలిసిందే. 10 కంటే తక్కువగా దరఖాస్తులు వచ్చిన జిల్లాలోని తొమ్మిది షాపులను అధికారులు వాయిదా వేశారు. ఈ షాపులకు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇదివరకు నిర్వహించిన లక్కీడ్రాలో అదృష్టం వరించని వారు మరోసారి పరీక్షించుకునేందుకు అవకాశం లభించినట్లయింది. వాయిదాపడ్డ తొమ్మిది మద్యం దుకాణాలకు సంబంధించిన ఈనెల 29న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీడ్రా నిర్వహించనున్నారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ డ్రా తీసి విజేతలను ప్రకటించనున్నారు. ఆదిలాబాద్ స్టేషన్ పరిధిలో షాప్ నంబర్–17 (తాంసి), షాప్ నంబర్–18 (భీంపూర్), ఇచ్చోడ స్టేషన్ పరిధిలోని షాప్ నంబర్–24, 25, 26, 27 (అడిగామ(కే)), షాప్ నంబర్–28 సిరికొండ, షాప్ నంబర్–31 (గుడిహత్నూర్ మండలం మన్నూర్) షాపులు వాయిదా పడిన విషయం తెలిసిందే. అలాగే ఉట్నూర్ స్టేషన్ పరిధిలోని గాదిగూడ మండలం లోకారి(కే) షాప్ నంబర్–40కు సంబంధించి రీనోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తు ప్రక్రియ కొసాగుతోంది. ఆదిలాబాద్ స్టేషన్ పరిధిలోని షాప్ నంబర్–18 (భీంపూర్)కి ఎస్సీలు, షాప్ నంబర్–40 (లోకారి(కే))కు ఎస్టీలు, మిగతా వాటికి జనరల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

URGENT REQUIRED
జంతు శాస్త్రం తెలుగు మీడియం డిగ్రీ తరగతులు బోధించడం కొరకు అధ్యాపకులు కావలెను.
వెంటనే సంప్రదించండి:
సెల్: 95777 19999

క్లుప్తంగా

'నవోదయ' దరఖాస్తులకు నేడే ఆఖరు

- 26, 27 తేదీల్లో సవరణలకు అవకాశం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్‌పై గల కేంద్రీయ జవహర్ నవోదయ విద్యాలయంలో 2024- 25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు ఈ నెల 25తో ముగియనుందని ప్రిన్సిపాల్ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తర్వాత మరోసారి గడువు పొడిగింపు ఉండదని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. కులం, పరీక్ష రాసే భాష, పట్టణ/గ్రామీణం తప్పుగా నమోదు చేసుకుంటే ఈ నెల 26, 27 తేదీల్లో ఆన్‌లైన్‌లో సవరణలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇంటికి చేరుకున్న షోయబ్


షోయబ్‌ను తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన శేక్ షోయబ్(22) ఈనెల 15వ తేదీన అత్తగారింటి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడి తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే షోయబ్ గురువారం తనంతటా తానే తిరిగి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. దీంతో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి విచారించగా తన భార్య, బావమరుదుల వేధింపులు తట్టుకోలేకనే ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నిందితుడికి రెండున్నరేళ్ల జైలు

- రూ.3,500 జరిమానా

ఆదిలాబాద్‌టౌన్: ఎస్సీ, ఎస్టీ కేసులో నిందితుడికి రెండున్నరేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు అదనపు జడ్జి శివరాంప్రసాద్ గురువారం తీర్పునిచ్చినట్లు లైజన్ అధికారి సయ్యద్ తాజొద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన ఓ మహిళను ఆమె ఇంటి ఎదుట ఉన్న నరేష్ అనే వ్యక్తి కొన్ని రోజులుగా దూషిస్తున్నాడు. అసభ్యకర పదజాలంతో పాటు కులం పేరుతో దుర్భాషలాడాడు. దీంతో బాధితురాలు 2017 ఆగస్టు 17న మందమర్రి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్‌హెచ్‌ఓ సత్తయ్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. చార్జిషీట్ దాఖలు చేశారు. ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు విచారణ చేపట్టగా నేరం రుజువు కావడంతో ఈ మేరకు పైవిధంగా శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చినట్లు వివరించారు.

తనువు చాలిస్తున్నారు..

- ఒత్తిడితోనే అర్ధాంతరంగా జీవితం ముగింపు

''అతడో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఉన్నత ఉద్యోగం, చక్కని కుటుంబం అన్ని రకాల సౌకర్యాలతో కూడిన జీవితం.. అయినా ఏదో ఒత్తిడి, విధి నిర్వహణలో పనిభారం పెరిగిందని తన లోతానే మదనపడ్డాడు. భార్యతో పంచుకున్న ఆ బాధకు పరిష్కారం లభించలేదు. గుండెలోని తన ఆవేదనను మిత్రులతో చెప్పలేక తన మనసులో తానే బాధపడుతూ చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రెండు రోజుల క్రితం చోటుచేసుకుంది. ఇలాంటి సంఘటనలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేకం. ''

'' అది నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీ... పదో తరగతి అప్పుడే పూర్తి చేసుకొని కాలేజీలోకి కొంగొత్తగా వచ్చిన విద్యార్థులు కొత్తదనాన్ని అలవాటు పడటానికి సమయం పడుతుంది. మరికొందరేమో ఇతరత్రా కుటుంబ సమస్యలు, వ్యక్తిగత కారణాలు.. ఈ సందర్భంలోనే ఒత్తిడికి గురై భారం భరించలేక బలవన్మరణాలకు పాల్పడిన విద్యార్థుల ఘటనలు గత నాలుగు నెలల కాలంలో అనేకమందిని దిగ్భ్రాంతిని కలిగించాయి. ఇవికాకుండా ప్రతీ రెండు మూడు రోజులకొకరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు అనేకం.''



పై రెండు ఘటనల్లోనూ మనసులోని బాధను పంచుకునేవారు లేకపోవడం.. అలాంటి వారిని గుర్తించి సరైన కౌన్సెలింగ్ ఇవ్వకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మానసిక వేదనకు గురైన వారు ఇతరులతో మాట్లాడితే వారి జీవితం మారే అవకాశం లేకపోలేదు. – నిర్మల్‌ఖిల్లా

జీవితం ముగిస్తున్నారు..



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలువురు చదువుల్లో రాణించడం లేదని, ప్రేమ విఫలమైందని, అప్పుల బాధలు ఎక్కువయ్యాయని, వివాహేతర సంబంధాలు, ఉద్యోగ విధి నిర్వహణలో ఒత్తిడి, సంబంధమేలేని కారణాలతో క్షణికావేశంలో తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో తమ ప్రేమకి పెద్దలు అంగీకరించడం లేదనే బాధతో ఇద్దరు టీనేజర్లు రైలు పట్టాలపై తల పెట్టి ప్రాణాలు తీసుకున్నారు. మరో సంఘటనలో తనతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తి వేధింపులకు గురిచేస్తున్నాడని ఓ మహిళ అతడిని గొంతుకోసి హతమార్చింది. వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఉదాహరణలున్నాయి.

- అన్నివర్గాల వారూ ప్రభావితం...
- ఉమ్మడి జిల్లాలో ఆత్మహత్యల ఉదంతాలెన్నో..
- ధ్యానం, యోగా, దృఢచిత్తం కీలకమంటున్న నిపుణులు

ఒత్తిడిలో ఉన్నవారికి సాంత్వన అవసరం



ఒత్తిడిలో ఉన్నది విద్యార్థి అయినా, యువకుడైనా, పెద్దవాళ్లైనా ఆ ఒత్తిడికి తగిన సాంత్వన చేకూర్చే ఉపశమనం కలిగించే మాటలు అత్యంత అవసరం. ఆ ఒత్తిడిని అధిగమించేలా సరైన పద్ధతులతో కౌన్సెలింగ్‌ను చేపట్టడం, జీవితం విలువను తెలియపరచడం వంటివి చేయాలి. వారి సమస్యలను సావధానంగా విని పరిష్కార మార్గాలను సూచించే ప్రయత్నం చేయాలి. సమస్యను భూతద్దంలో చూడకూడదని సమస్యలు లేని వ్యక్తులు ఎవరు ఉండరని వారికి వివరంగా తెలియజెప్పాలి.

– అడ్డిగ శ్రీనివాస్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

యోగా, ధ్యానంతో మరింత ప్రయోజనం...



ప్రతీరోజు క్రమం తప్పకుండా యోగా, ధ్యానం వంటివి చేయడంతో మనిషికి సమస్యలను తట్టుకోగలిగే స్థిరత్వం చేకూరుతాయి. మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారు. ధ్యానంతో ఏకాగ్రత పెరిగి మానసిక సమతుల్యత ఏర్పడుతుంది. దీంతో భిన్నమైన ఆలోచనలు కలిగి సమస్యలను అధిగమించే శక్తి లభిస్తుంది..

– బాలాజీ యాదవ్, యోగా నిపుణులు, నిర్మల్

ఇలాంటివారే స్ఫూర్తి...



చిన్నప్పుడు పదో తరగతి వరకు చదివే స్తోమత కూడా లేకుండేది. ఎలా బతకాలో తెలియని పరిస్థితి, దిగువ మధ్యతరగతి కుటుంబం. అయినా పదో తరగతి తరువాత మెకానిక్ షెడ్డులో చేరి క్రమం తప్పకుండా మెకానిక్ నైపుణ్యాన్ని అలవర్చుకున్నాను. డబ్బులు పోగు చేసుకుని సొంతంగా బైక్ మెకానిక్ షాప్ పెట్టాను. ప్రస్తుతం సొంత ఇల్లు కట్టుకొని, పిల్లల్ని చదివించుకుంటూ హాయిగా ఉన్నాను. మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నాను. చదువే జీవితం కాదు.

– మార్గం శ్రీను, బైక్ మెకానిక్

నిర్మల్ మెడికల్ కాలేజీలో స్టేట్ కోటా అడ్మిషన్

- 58 మందికి ప్రవేశాలు
- తొలిరోజు ఐదుగురు చేరిక



విద్యార్థికి అడ్మిషన్ అందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ జెవిడిఎస్ ప్రసాద్

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ మెడికల్ కళాశాలలో స్టేట్ కోట కింద సీట్లు పొందిన అభ్యర్థులు గురువారం అడ్మిషన్స్ తీసుకున్నారు. ఇప్పటి కే ఆల్ ఇండియా కోటాలో ఐదుగురు అడ్మిష న్ తీసుకోగా రాష్ట్ర కోటాలో మొదటి రోజు గు రువారం ఐదుగురు విద్యార్థులు నూతనంగా అడ్మిషన్స్ తీసుకున్నారు. నిర్మల్ మెడికల్ క ళాశాలకు 58 మంది విద్యార్థులకు తొలి విడతలో అడ్మిషన్లు దక్కాయి. ఈనెల 25,26 తే దీల్లో మిగిలిన విద్యార్థులు అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

ఆసిఫాబాద్: హత్య కేసులో ఐదుగురు వ్యక్తులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.15 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ గురువారం తీర్పు చెప్పినట్లు కౌటాల సీఐ సాదిక్ పాషా, బెజ్జూర్ ఎస్సై విక్రమ్ తెలిపారు. 2009 సెప్టెంబర్ 28న బెజ్జూర్ మండలం రుద్రాపూర్‌కు చెందిన గుర్లే పెంటు (52) హత్యకు గురయ్యాడు. మృతుని భార్య ఫిర్యాదుతో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో గుర్లె ఇస్తారి, టాక్రె పోచయ్య మృతి చెందగా మిగిలిన ఆరుగురిలో వసాకె సంతోశ్, గుర్లే సాయినాథ్, గుర్లే లక్ష్మి, వసాకె బీంబాయి, టాక్రె తానక్కలను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు చేయించడంతో వారికి శిక్ష పడింది.

వైన్స్‌షాప్‌లో దొంగతనం

ఉట్నూర్‌రూరల్: మండంలోని లింగోజితండా ఎక్స్ రోడ్డుని శ్రీనివాస్, ఛత్రు వైన్స్, పాన్‌షాపుల్లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. విషయం తెలుసుకున్న సీఐ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ఎస్సై మనోహర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వైన్స్ షాపులో రెండు మందుబాటిళ్లు, సుమారు రూ.6వేలు దొంగిలించినట్లు గుర్తించారు. సీసీ టీవీ ఆధారంగా నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


వైన్స్‌షాపులో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దక్కిన ప్రాణాలు

- పాముకాటుకు గురైన వ్యక్తి.. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది

బజార్‌హత్నూర్: మండలంలోని చింతలసాంగ్వి గ్రామానికి చెందిన ఉయికే భీంరావ్ గురువారం వేకువజామున ఇంట్లో నేలపై పడుకొని ఉండగా కట్లపాము కాటు వే సింది. నొప్పిగా ఉండటంతో కుటుంబ స భ్యులను నిద్రలేపా డు. వారు లైట్ వేసి చూసే సరికి పక్కనే పాము కనిపించింది. వెంటనే పామును చంపి భీంరావ్‌ను 108 అంబులెన్స్‌లో బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని మెడికల్ ఆఫీసర్ భీంరావ్ తెలిపారు. ఈఎంటీ పాట రాజు, పైలట్ నాందేవ్‌లను భీంరావు కుటుంబీకులు అభినందనలు తెలిపారు.


భీంరావ్‌ను 108లో రిమ్స్‌కు తరలిస్తున్న సిబ్బంది

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య


రమేష్(ఫైల్)

లక్ష్మణచాంద: ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రాచాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన కాసాని రమేష్(22) ఆర్థిక ఇబ్బందులతో గురువారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన రమేష్ సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో చేనుకు వెళ్లి చూడగా అక్కడ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. మృతుడికి భార్య, ఏడాది కుమారుడున్నాడు.

ఆటోడ్రైవర్..


మధుకర్ (ఫైల్)

ఉట్నూర్‌రూరల్: పురుగుల మందుతాగి ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... మండలంలోని నాగాపూర్‌కు చెందిన సుంకరి లచ్చన్న శంకరమ్మ దంపతులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం కూతురికి వివాహం కాగా కొడుకు మధుకర్ (23) ఆటో నడుపుకుంటూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఉట్నూర్ మండల కేంద్రం కేబీ ప్రాంగణం సమీపంలో పురుగుల మందు తాగి పడిపోయాడు. ఈ విషయాన్ని తోటి మిత్రుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. దీంతో అతను అక్కడికి చేరుకొని మధుకర్‌ను ద్విచక్ర వాహనం ద్వారా ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు.. ఈ విషయమై ఉట్నూర్ ఎస్సై మనోహర్‌ను వివరణ కోరగా.. యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమేనని, తమకు కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడు..

నార్నూర్: గాదిగూడ మండలంలోని ఖాండోరాంపూర్ గ్రామానికి చెందిన అజాపతి (17) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మహేష్ వివరాల ప్రకారం.. ఖాండొరాంపూర్ గ్రామానికి చెందిన ఆనందరావుకు ముగ్గురు సంతానం. అజాపతి చిన్న కుమారుడు. చదువుకోకపోవడంతో పాటు పని చేయకుండా తిరగడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లోని పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబీకులు వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

బెడ్ పద్ధతిలో సోయా సాగు..!



ఈ ఫొటోలోని రైతు పేరు యోగిరాజ్ పటేల్. మహారాష్ట్రకు చెందిన ఈయన కుంటాల మండలానికి వలస వచ్చాడు. ఏళ్లుగా స్థానిక రైతుల భూములు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. సంప్రదాయ పద్ధతిలో సాగుతో ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. దీంతో గతేడాది వ్యవసాయాధికారుల సూచనతో కొత్త తరహాలో సోయా సాగు చేశాడు. బెడ్ పద్ధతిలో సోయా విత్తడంతో ఖర్చు తగ్గడం తోపాటు దిగుబడి పెరిగింది. సాధారణ దిగుబడి కంటే నాలుగైదు క్వింటాళ్లు ఎక్కువ దిగుబడి సాధించాడు. దీంతో ఈ ఏడాది కూడా 46 ఏకరాల్లో అదే విధానంలో సోయా విత్తాడు. పంట ఆశాజనకంగా ఉంది. మండలంలో చాలా మంది రైతులు ఈఏడాది యోగిరాజ్ బాటలోనే పయనిస్తున్నారు.

- రెట్టింపు దిగుబడులు
- మక్కువ చూపుతున్న రైతులు

కుంటాల: సాగు విధానంలో రైతులు నూతన పద్ధతులను అవలంబిస్తున్నారు. పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్న తరుణంలో దిగుబడులు రాక ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు సాధించాలని గత ఏడాది మండల వ్యాప్తంగా 200 ఎకరాల్లో బెడ్ విధానం సాగుకు రైతులు శ్రీకారం చుట్టగా రెట్టింపు దిగుబడులు రావడంతో ఈ ఖరీఫ్ సీజన్లో 500 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్ మండలంలోని సంరాల గ్రామానికి చెందిన రైతు గత రెండేళ్లుగా కుంటాల మండలం అందాకూర్, పెంచికల్ పాడ్, విట్టాపూర్ గ్రామాలలో భూములు కౌలుకు తీసుకొని సోయా సాగు విధానంలో కొత్త పద్ధతులు పాటించడంతో రెట్టింపు దిగుబడులు రావడంతో ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నారు.


పెంచికల్‌పాడ్ లో ఏపుగా పెరిగిన సోయా


కలెక్టర్‌కు సాగు విధానం వివరిస్తున్న రైతులు

లాభాలు రెట్టింపు..

మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులు ఈయేడు 5వేల400 ఎకరాల్లో సోయా పంట సాగుకు శ్రీకారం చుట్టారు. 500 ఎకరాల్లో బెడ్ విధానం ద్వారా సాగుచేయగా, కల్లూర్ క్లస్టర్ పరిధిలో 200 ఎకరాల్లో సాగు చేయడం విశేషం. బెడ్ విధానం సాగు చేసే రైతులు మొదటగా భూమి చదును చేస్తారు. తర్వాత హ్యాండ్ సీడర్ ద్వారా విత్తనాలను విత్తుతారు. ఎకరానికి మూడు బ్యాగుల సింగల్ సూపర్ ఫాస్పేట్ విత్తనం వేయకంటే ముందే చదును చేసిన భూమిలో వెదజల్లుతారు. ట్రాక్టర్ ద్వారా బెడ్లను తయారు చేస్తారు. విత్తనం విత్తగానే 72 గంటల లోపు కలుపు మొక్కల నివారణకు మందును పిచికారీ చేస్తారు. సాధారణ పద్ధతిలో ఎకరానికి రెండు బస్తాలు విత్తనాలు విత్తితే రూ.7వేలు ఖర్చు కాగా ఈ విధానం ద్వారా15 కిలోల విత్తనాలు మాత్రమే అవసరమవుతాయి. 25 శాతం విత్తనాలు మాత్రమే అవసరమై75 శాతం విత్తనాలు ఆదా అవ్వడమే కాకుండా కేవలం రూ.వేయి మాత్రమే ఖర్చు అవుతుంది. 3.5 పీట్ల బెడ్ పైన రెండు వరుసలు ఉండేలా విత్తనాలు విత్తుతారు. ఎకరాకు 25 వేల రన్నింగ్ ఫీట్ కాగా 80 వేల మొక్కలు ఎదుగుతాయి. ఈ లెక్కన ఒక మొక్కకు 25 గ్రాముల దిగుబడి అంచనా వేసుకున్నా 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా15 క్వింటాళ్ల దిగుబడి తప్పనిసరిగా వస్తుంది. అలాగే కలుపు మొక్కలు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుంది.

రైతులను అభినందించిన కలెక్టర్....

మండలంలోని ఆయా గ్రామాల్లో బెడ్ విధానం పై రైతులు సోయా పంట సాగు చేస్తున్నారు. ఇటీవల కుంటాల మండలానికి పర్యటన వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అందాకూర్ శివారులో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగు చేస్తున్న విధానం రైతులు కలెక్టర్ కు వివరించడంతో అభినందించారు. నూతన విధానాలతో రైతులను ప్రోత్సహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పెట్టుబడులు అధికం



సాధారణ పద్ధతిలో సోయా సాగు చేస్తే ఎకరానికి 8 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుంది. బెడ్ పద్ధతి విధానం ద్వారా సాగు చేయడంతో కలుపు మొక్కల బెడద ఉండదు. కూలీల అవసరం కూడా తక్కువే. అధిక దిగుబడులు వస్తున్నాయి.

సాయి, రైతు, అందాకూర్

అవగాహన కల్పిస్తున్నాం...



మండలంలోని రైతులు సోయా సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తున్నారు. ఎకరానికి15నుంచి 20 క్వింటాళ్ల దిగుబడులు వస్తున్నాయి. సోయా సాగు చేస్తున్న రైతులను ఇటీవల కలెక్టర్ అభినందించడం గర్వంగా ఉంది.

– గణేష్ ,ఏఈవో, కల్లూర్

రిమ్స్‌లో ఒకరి మృతి

ఆదిలాబాద్‌టౌన్: మహారాష్ట్రకు చెందిన ఉయికె సంగీత పాముకాటుకు గురై జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో గురువారం మృతి చెందినట్లు టూటౌన్ ఏఎస్సై ముకుంద్‌రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా భోకర్‌వాడికి చెందిన సంగీత బుధవారం పంట చేనులో కలుపు తీసేందుకు వెళ్లగా సాయంత్రం 5గంటల ప్రాంతంలో పాముకాటుకు గురైంది. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందింది. మృతుడి భర్త పుండలిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

మృతదేహం స్వాధీనం

జైనథ్: మండల కేంద్రంలోని వైన్స్ ఎదురుగా పొదల్లో లభించిన మృతదేహం కలకలం రేపింది. అటుగా వెళ్తున్న స్థానికులు, గురువారం సాయంత్రం వైన్స్ వద్ద కుళ్లిన వాసన వస్తుండటంతో చుట్టుపక్కల పరిసరాలు గాలించారు. కాగా పొదల్లో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శవాన్ని పరిశీలించి జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామానికి చెందిన క్యాతం గంగారెడ్డి (55)దిగా గుర్తించారు. మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. అయితే ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లిన గంగారెడ్డి ఇంటికి రాకపోగా శవమై కనిపించాడు. మృతుడి కుమారుడు క్యాతం రవి కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కి తరలించారు.

చంద్రునిపై విజయవంతంగా అడుగిడిన చంద్రయాన్-3
వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు...
ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు శుభవార్త
జాబ్ ఓరియెంటెడ్ పారా మెడికల్ కోర్సులు
- డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ (DANS)
- డిప్లొమా ఇన్ ఆప్తాల్మిక్ టెక్నీషియన్ (DOA)
- డిప్లొమా ఇన్ ఎక్స్‌రే టెక్నీషియన్ (DMIT)
- డిప్లొమా ఇన్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ (DMST)
- డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (DMLT)
- డిప్లొమా ఇన్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (Male) (MPHA) (M)

SSC అర్హతతో: 1) వెటర్నరీ అసిస్టెంట్, 2) సివిల్ సర్వేయర్, 3) జూనియర్ లైన్‌మెన్/ఎలక్ట్రీషియన్, 4) అగ్రికల్చర్, 5) ఫిమేల్ నర్సింగ్ MPHW (F), 6) మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సుల్లో చేరండి.. ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలు పొందండి...


Dr. Srinivas
Principal
Cell: 86888 22111

MVJC, Sri Sai పారా మెడికల్ సంస్థలు - మంచిర్యాల
సెల్: 98487 35766, 73969 62279

చంద్రునిపై విజయవంతంగా అడుగిడిన చంద్రయాన్-3
వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు


కె.తిరుపతి, డైరెక్టర్


బైరి చంద్రమౌళి (C.M)

ప్లాట్లు అమ్మబడును కొనబడును
CIN: U47300TS2023PTC172173
TEJASWINI RENEWABLE ENERGY PRIVATE LIMITED
TREPL
CNG Company
తేజస్వీ డెవలపర్స్
మంచిర్యాల. Cell: 98660 28277, 99485 50764

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES
BUSINESS OFFER
- Sipra కంపెనీ ప్రైవేట్ అన్ని రకముల లైన బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను. మంచి జీతం+కమీషన్. Cell: 9990752820. [T-1225444]

WANTED
- కొత్తగా ప్రారంభించిన DADDAYSROAD సంస్థనందు కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలల్లో వర్క్ చేయుటకు MF కావలెను. Q: 10th ఆపై చదువుకున్న అభ్యర్థులు కావలెను. జీ॥ 12 K - 20 K ఇవ్వబడును. ఇంటి దగ్గర నుండి జాబ్ చేసే సౌకర్యం కలదు. సంప్ర॥ 7702256344, 9110358773 [K-1217066]

For Classifieds, Advertisements Contact:
9951602888
9010299065
9951602823
9010608462

- కొత్తగా స్థాపించిన మా కంపెనీలో పనిచేయుటకు కావలెను. తగిన విధంగా సంపాదించుకునే అవకాశం స్మార్ట్ ఫోన్ వుండాలి. పార్ట్ టైం 8000. ఫుల్ టైం: 20000/- 9059810687, 9346784605, 9010555783 [W-1229254]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.